క్లుప్తంగా

భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ



నరసరావుపేట రూరల్: ఏకాదశిని పురస్కరించుకుని కోటప్పకొండకు వచ్చిన యాత్రికులకు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా ప్రసాదాలు అందజేశాయి. వాసవీ క్లబ్ గ్రేటర్, ఆర్యవైశ్య సంఘం, శ్రీ షిర్డీసాయి అన్నదాన సేవా సంఘం తదితర సంస్థలు యాత్రికులకు పులిహోర, పొంగలి, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశాయి. వాసవీ క్లబ్ గ్రేటర్ ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాద పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ బాబు, ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



వినుకొండ టౌన్: వేసవి తాపం పెరుగుతున్న నేపథ్యంలో, అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డివిజనల్ అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని నిర్మల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ఆధునిక యంత్రాల సహాయంతో బుధవారం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు విద్యార్థులు స్పందించ వలసిన తీరు, తీసుకోవలసిన జాగ్రత్తలను, ఆధునిక యంత్రాల సహాయంతో శాఖ అధికారి నాగేశ్వరరావు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం వెళ్లి.. అవ్వకు పింఛను ఇచ్చి..



శావల్యాపురం: మండలంలోని బొందిలిపాలెం గ్రామానికి చెందిన వలంటీర్లు గొల్లపూడి నాగమణి తన పరిధిలో వృద్ధురాలికి మార్కాపురం వెళ్లి పింఛను అందజేసింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన రాగాల రాములమ్మ వృద్ధురాలు మార్కాపురం తన కూతురు వద్దకు వెళ్లగా అనారోగ్యానికి గురైంది. దీంతో వలంటీరు నేరుగా అవ్వకు పింఛను నగదు అందజేయటంతో అవ్వ ఆనందపడింది. వలంటీర్లు వ్యవస్థ తీసుకొని వచ్చిన సీఎం జగన్‌మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

విద్యార్థికి పదో తరగతి మైలురాయి



నాదెండ్ల: విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఓ మైలురాయని హెచ్ఎం ఐ.కృష్ణానాయక్ చెప్పారు. గణపవరం కెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులు పోటీతత్వంతో చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు గుర్తింపు వచ్చేలా చదవాలన్నారు. 176 మంది పరీక్షలకు హాజరౌతున్నారన్నారు. మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించా యి. ఇన్‌చార్జి హెచ్ఎం ఉషారాణి, పీడీ వేణుగోపాల్, పీఈటీ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చిలకలూరిపేటటౌన్: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని రెడ్ల బజారుకు చెందిన మానేపల్లి బాలకోటేశ్వరరావు (64) కళామందిర్ సెంటర్‌లో వస్త్ర దుకాణం నిర్వహిస్తుంటాడు. ఈ నెల ఐదో తేదీ మండలంలోని పసుమర్రు గ్రామంలో నివాసం ఉంటున్న సోదరుడి కుమార్తె ఇంటికి వెళ్లి స్కూటీపై తిరుగు ప్రయాణంలో గ్రామ సమీపంలోని మద్యం దుకాణం వద్ద చీరాల నుంచి చిలకలూరిపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలకోటేశ్వరరావును పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మరొక ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. కుమార్తె శీరంజ్యోతి శైలజ బుధవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సొంతింటి కల - సాకారమైంది ఇలా

- గణపవరంలో 1155 మందికి ఇళ్ల పట్టా రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ
- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటేశ్వరరావు



దివ్యాంగురాలికి రిజిస్ట్రేషన్ పత్రాలు..



నరసరావుపేటలో పత్రాలు అందజేస్తున్న నాయకులు

నాదెండ్ల: పేదవాడి సొంతింటి కలను నిజం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చిలకలూరిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో 40 ఎకరాల విస్తీర్ణంలో 1217 మందికి ఇళ్ల పట్టాలు మంజూరుకాగా, వాటిని లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి దస్తావేజులను అందించారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి మారుతీబాబు అధ్యక్షత వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గణపవరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని, ఎంతో మంది వలస కార్మికులు, కర్షకులు పనిచేసే గ్రామమన్నారు. 1155 మందికి రిజిస్ట్రేషన్ దస్తావేజులు అందించారు. మరో 62 మందికి దస్తావేజులు అందించాల్సి ఉంది. ఆధార్ కార్డులో తప్పులు, గ్రామాల్లో లేకపోవటం, మరణాలు కారణంగా వీరికి పట్టాలు నిలిచాయన్నారు.

తప్పులు సరిచేసి అందిస్తామన్నా రు. ఈ కాలనీకి ఒకవైపు రహదారి ఉండగా, మరోవైపు నాదెండ్ల డొంక రోడ్డులో కలిపేందుకు కూడా ప్రతిపాదనలు చేశామని, జిల్లా కలెక్టర్ అనుమతికి పంపామన్నారు. ప్రస్తుతం గ్రామం మున్సిపాలిటీలో విలీన ప్రక్రియలో ఉందని, స్థలం విలువ పెరిగే అవకాశం ఉన్నందున ఎవరూ అమ్ముకోవద్దని సూచించారు.

త్వరలో జరిగే ఎన్నికల్లో పేదల పక్షపాతి జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. గ్రామంలోని నాలుగు సచివాలయాల పరిధిలో 26 పథకాల నగదు బదిలీ ద్వారా రూ.82 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రస్తుతం ఈ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి డాక్టర్ వైఎస్సార్, జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే అంబేద్కర్ కాలనీ, రాజీవ్‌గాంధీ కాలనీ, చవిటిపాలెం, శాంతినగర్‌లు రూపుదిద్దుకున్నాయన్నారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు హయాంలో పేదలకు కనీసం సెంటు స్థలం ఇచ్చిన దాఖలా లేదన్నారు. పార్టీలు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు పెత్తందార్లు, పేద వర్గాల మధ్య జరుగుతున్నాయన్నారు. ప్రజలను మోసగించేందుకు చంద్రబాబునాయుడు కుట్రలతో వస్తున్నాడని, ప్రజలు మోసపోవద్ద న్నారు. ఏ కుటుంబంలోనైనా తన ప్రభుత్వం వల న మేలు జరిగితేనే తనకు ఓటు వేయమని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తులం సుధాకర్, షేక్ ఆదంవలి, పిల్లి సాగర్‌బాబు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, నాయకులు కాటా వెంకటేశ్వర్లు, కాట్రు రమేష్, బొప్పూడి రామారావు, తాళ్ళూరి ప్రభుదాసు, ఆముదాలపల్లి ఆంజనేయులు, మండలనేని వెంకటేశ్వరరావు, గాలి బుచ్చయ్య, పీఎంసీ చైర్మన్ సూరా శంకరరెడ్డి, సచివాలయ అడ్మిన్‌లు కవిత, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

క్రిస్టియన్‌పాలెంలో 297 మందికి..

నరసరావుపేట: స్థానిక క్రిస్టియన్‌పాలెంలోని సచివాలయంలో జగనన్న కాలనీలో ఇళ్లపట్టాలు పొందిన 297మందికి రిజిస్ట్రేషన్ చేయించిన పత్రాలను నాయకులు అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మల్లెల అశోక్, కుక్కల పాల్, వార్డు ప్రెసిడెంట్, కుందా చిన్న, సచివాలయం అడ్మిన్ చెన్నయ్య మాటాడుతూ సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిలను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని వారికి సూచించారు. కార్యక్రమంలో పలువురు ఇంటి పట్టాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో రూ.76 వేల లబ్ధి



నా జీవితంలో నాకు సొంతిల్లు సమకూరుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక గణపవరంలో సెంటున్నర స్థలం యిచ్చారు. ప్రతినెలా పింఛనుతో పాటూ మా కుటుంబానికి రూ.76 వేలు నేరుగా లబ్ధి కలిగింది. ఇదికాక స్థలం విలువ దీనికి అదనం. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి గెలుపొందాలి. రెండోదఫాలో నాకిచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించి ఇస్తారని నమ్మకంగా ఉన్నా.

–గుంటి సుబ్బలక్ష్మి,
రాజీవ్‌గాంధీ కాలనీ, గణపవరం

ఉద్యోగ, ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యం

ఏపీఐటీఏ సీఈవో డాక్టర్ డి.వి.రామకోటిరెడ్డి



నరసరావుపేట రూరల్: ఉద్యోగ, ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ (ఏపీఐటీఏ) సీఈవో డాక్టర్ డీవీ రామకోటిరెడ్డి తెలిపారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం జరిగిన వాయిస్ ఆఫ్ ఏపీ- ఐటీ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏటా లక్షమంది విద్యార్థులు కోర్సు పూర్తిచేస్తే అందులో 60 వేల మంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. అలాగే కొందరు విదేశీ చదువులకు వెళ్తుంటే మరికొందరు వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఏ విద్యార్థి కూడా నిరుద్యోగిగా ఉండకూడదనే లక్ష్యంతో సీఎం జగన్ రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతోగానే ప్రోత్సహిస్తుందని, అందువల్లే పారిశ్రామిక దిగ్గజాలు ఏపీలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక పార్క్‌లు, పోర్టులు, ఫిషింగ్ యార్డ్‌ల వలన వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు 78 పేరొందిన ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టి ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20 లక్షల మందికి ఉపాధి కల్పించాయన్నారు. మరో ఐదేళ్లలో రాష్ట్రానికి 50 అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు వస్తాయని, మరో 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. త్వరలో ఏపీ మరో ఐటీ హబ్‌గా తయారవుతుందన్నారు. కళాశాల కార్యదర్శి, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ బాబు, ఏపీఐటీఏ జిల్లా మేనేజర్ రోశిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విద్యుత్ రంగంలో పెనుమార్పులు

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వేల్పూరు సబ్ స్టేషను ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, అధికారులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలలో విద్యుత్ రంగంలో పెను మార్పులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వెల్లడించారు. బుధవారం మండలంలోని వేల్పూరు గ్రామంలో 33/11 కెవీ విద్యుత్ సబ్ స్టేషను ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మా స్వగ్రామమైన వేల్పూరు గ్రామంలో అభివృద్ధి పనులు చేయటం జన్మభూమి రుణం తీర్చుకోవటం దేవుడిచ్చిన వరమన్నారు. వేల్పూరు గ్రామాన్ని నియోజకవర్గంలో మోడల్ గ్రామంగా చేస్తామన్నారు. ఇందులో భాగంగా రూ. 6 కోట్ల వ్యయంతో శీతల గిడ్డంగి కేంద్రం నిర్మాణ పనులు చేశామన్నారు. తక్కువ వ్యవధిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషను పనులు చేయటం విద్యుత్ అధికారులు పనితీరుకు నిదర్శమన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు 10 సంవత్సరాల హయాంలో నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకోదగిన పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. నరసరావుపేట డివిజన్ ఆపరేషన్ డీఈ శంకరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరసరావుపేట డివిజన్ పరిధిలో నూతనంగా రూ.30 కోట్ల వ్యయంతో ఏడు విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం చేశామన్నారు. అలాగే రూ.18 కోట్ల వ్యయంతో 5 వేల మించిన 9 గ్రామాల్లో త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. 3వేల విద్యుత్ స్తంభాలను కూడా నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట డివిజన్ పరిధిలో రూ.6 కోట్ల వ్యయంతో నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వేసవిలో కూడా విద్యుత్ కోతలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర్నేడి రత్నగిరి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, శావల్యాపురం సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, సొసైటీ డైరెక్టరు ఒంగోలు హనుమంతరావు, విద్యుత్ సబ్‌స్టేషన్ల మెయింటెన్స్ డీఈ యం. శ్రీనివాసరావు, ఏడీఏ భవనం వెంకటేశ్వర రెడ్డి, ఏఈ సంపెంగుల గాంధీ, ఎల్లయ్యలు దోడ్డా శివకాంత్, దావులూరి ఏడుకొండలు, మాజీ జెడ్పీటీసీ స్వర్ణాల వెంకట్రావు, మాజీ ఎంపీపీ గుత్తా కోటేశ్వరరావు, నాగులపాటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో...

వినుకొండ(నూజెండ్ల): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న కాలనీల పేరుతో గ్రామాలనే కడుతున్నారనే దానికి వినుకొండ జగనన్న కాలనీయే నిదర్శమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. జాలలపాలెం సమీపంలోని జగనన్న కాలనీలో 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే బొల్లా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వినుకొండ పట్టణ ప్రజల కోసం 130 ఎకరాల్లో 5400లకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ పథకాలతో పాటు మరో వైపు అభివృద్ధి పనులు చేపడుతుంటే టీడీపీ నాయకులు కళ్లుండి చూడలేని గుడ్డివారిగా తయారయ్యారన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ వెంకట రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, సర్పంచ్ పరిమి శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, పాపసాని బ్రహ్మయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు పీఎస్ ఖాన్, విద్యుత్ అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి.. వైఎస్సార్ సీపీలోకి చేరి

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 12 వార్డుకు చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో బానిసలుగా చూసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోక విసుగు చెందామని, ప్రస్తుతం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా చేస్తున్న అభివృద్ధిని చూసి, నియోజక వర్గంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న బ్రహ్మనాయుడు పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరామని వారు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి యాదవ్, పార్టీ పట్టణ కన్వీనర్ దండు చెన్నయ్య, కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, ఎంఎస్‌కే బాషా, వార్డు నాయకులు మాట సత్యం, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

రొంపిచర్ల: అర్హులైన వారందరికీ కుల, మత, రాజకీయాలకు తావులేకుండా సంక్షేమ పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం, బీసీ కమ్యూనిటీ హాల్ ప్రహరీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ గ్రామంలో రూ.7.05 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 224 మందికి, జగనన్న అమ్మ ఒడికి 150 మందికి, 210 మందికి రైతు భరోసా, 310 మందికి వైఎస్సార్ ఈబీసీ నేస్తం, 42 మందికి ఇళ్ల పట్టాలు, రూ.21 లక్షల రూపాయలతో నాడు–నేడు పథకం క్రింద పాఠశాలను అభివృద్ధి చేశామన్నారు. మరో రూ.20 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ క్రింద ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్‌లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, మండల మైనార్టీ సెల్ కన్వీనర్ కరీం, గ్రామ సర్పంచ్ రాజనాల నాగలక్ష్మి, రాజనాల నాగిరెడ్డి, బీరం భాస్కర్‌రెడ్డి, సొసైటీ చైర్ పర్సన్ పాలూరి పేరిరెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, బత్తుల రామకృష్ణ, గండాల వెంకటేష్, పచ్చవ రవీంద్రబాబు, కోడూరి వెంకటేశ్వరరెడ్డి, కల్లి వెంకటరెడ్డి, పునుగోటి వెంకట్రావు పాల్గొన్నారు.

సాతులూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

- 423 మందికి వైద్య పరీక్షలు
- ఉచితంగా మందులు పంపిణీ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

నాదెండ్ల: అనారోగ్యంతో ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి తలతోటి రాణి చెప్పారు. మండలంలోని సాతులూరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. నాదెండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వరి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జమీల, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అలేఖ్య పాల్గొని 423 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. గ్రామానికి చెందిన కె.సుబ్బారావు కాలికి గాయం కావటం, ఆయనకు షుగర్, బీపీలు ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జీజీహెచ్‌కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో విడతల వారీగా వైద్య క్యాంపులు నిర్వహించి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి 15 రోజులకోసారి ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానంలో మంచానికే పరిమితమైన వారికి ఇళ్లవద్ద వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు రాఘవయ్య, రమేష్, గ్రామ పార్టీ నాయకులు గద్దె కోటేశ్వరరావు, పాటిబండ్ల శేఖర్, రావుల శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

నరసరావుపేట ఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. తమ విద్యార్థులు బిఎస్సీ విభాగం ఎంపీసీఎస్‌లో ఎస్.స్నేహలత 800 మార్కులకు గాను, 772, ఎంఎస్‌సీఎస్‌లో వి.అశ్విని 771, పి.పావని 769, ఎంపీసీలో ఎస్.వినీత 764, ఎంసీసీఎస్‌లో వై.వి.లక్ష్మీప్రసన్న 721, ఎంఈసీఎస్‌లో ఆర్.వి.రమణ 703 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే బిజడ్‌సీ విభాగంలో జి.నందిని 900 మార్కులకు గాను 847, ఎంబీసీసీఎస్‌లో ఐ.తేజశ్విని 853 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్ నాతాని, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి.యోగేశ్వరరావు, ఎం.డి.ఎస్. శాయికుమార్, కె.అప్సర, ఎన్.శ్రీదేవి, కె.నాగలక్ష్మీ, మల్లారెడ్డి అభినందించారు.

వసతిగృహంలో పరీక్ష సామగ్రి పంపిణీ



నరసరావుపేట ఈస్ట్: రైల్వేస్టేషన్ సమీపంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో బుధవారం సాయంత్రం 10వ తరగతి విద్యార్థినులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. సత్తెనపల్లికి చెందిన హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దంత వైద్యులు డాక్టర్ తేజ శివ రామకృష్ణ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, డాక్టర్ పి.వి.భాస్కర లక్ష్మీ, వసతి గృహం వార్డెన్ హవాభి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో కందులు కొనుగోలు చేస్తున్నాం

ఏడీఏ బోయపాటి రవిబాబు




శావల్యాపురం రైతుభరోసా కేంద్రంలో కందులు కొనుగోలు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

శావల్యాపురం: మండలంలోని అన్నీ రైతుభరోసా కేంద్రాల్లో కందుల కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా జరుగుతున్నాయని ఏడీఏ బోయపాటి రవిబాబు అన్నారు. బుధవారం స్థానిక రైతుభరోసా కేంద్రం పరిధిలో కందుల కొనుగోలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతుభరోసా కేంద్రాల ద్వారా 41 మెట్రిక్ టన్నులు కందుల రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. నాఫెడ్ ద్వారా క్వింటా కందులు ధర రూ.9647 రూపాయలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకుని మంచి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కందులు అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో రెండు రోజుల వ్యవధిలో ప్రభుత్వం నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. కందులు అమ్మిన రైతులకు గోనె సంచులు, రవాణ ఖర్చు, కూలీలకు అయ్యే ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతుల దళారుల నుంచి మోసపోకుండా ఉండటానికి రైతుభరోసా కేంద్రాల్లో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ఆయనతో పాటు ఏవో పల్లపోతుల ప్రవీణ్, వీఏఏ వెంకయమ్మ, రైతు గురజాల శ్రీనివాసరావులు ఉన్నారు.

బీసీల వ్యతిరేకి చంద్రబాబు

- ఏనాడు సామాజిక న్యాయం, రాజ్యాధికారం వచ్చేందుకు సహకరించ లేదు
- ఏపీ బొందిలి సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్



నరసరావుపేట: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన హయాంలో బీసీలకు సామాజిక న్యాయం, రాజ్యాధికారం ఇవ్వడానికి ఏనాడు ఇష్టపడ లేదని, దీనిని ప్రజలు గమనించాలని ఏపీ బొందిలీ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్ పేర్కొన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ 40 ఏళ్లలో చంద్రబాబు బీసీలను రాజ్యసభకు పంపటం జరగలేదన్నారు. చంద్రబాబు బీసీలకు వ్యతిరేకి అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం ఇవ్వాలంటే ముందు రాజ్యాధికారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల ముందు జయహో బీసీ అంటారని, ఎన్నికలు తర్వాత బీసీలను మర్చిపోతారన్నారు. కరుడుగట్టిన బ్లాక్ వర్డ్ క్లాస్ వ్యతిరేక భావజాలం ఉన్న వారు రాజ్యాధికారం ఇవ్వకుండా జయహో బీసీ ఎలా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో రూ.1.22 లక్షల కోట్లు బీసీలకు నేరుగా వారి ఖాతాలకు జమ చేశారన్నారు. ఐదేళ్లలో నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించారని చెప్పారు. చంద్రబాబు కపటమాటలు ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 139 కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి బీసీలు అందరికీ ఆరాధ్యదైవంగా సీఎం జగన్ మన్ననలు అందుకున్నారన్నారు. బీసీ సంఘీయులు మరొకసారి సీఎం జగన్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడానికి తప్పనిసరిగా సహకరించాలని కోరారు.

రక్తహీనతపై అవగాహన కల్పించండి



సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ

బొల్లాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వీఏ విజయకుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బంగారు తల్లి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 11 సంవత్సరాల పైబడిన బాలికల్లో రక్తహీనత నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థినుల తల్లిదండ్రులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా హిమోగ్లోబిన్ శాతం వైద్య పరీక్షలు నిర్వహించి తగు ఆహారం తీసుకునే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలో ప్రభుత్వం అందజేస్తున్న ఆహార పదార్థాలు సక్రమంగా సద్వినియోగపరచుకోవాలన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు పోషక విలువలు కల ఆహారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ మహిళ పోలీసులు పాల్గొన్నారు.

తూబాడులో బహిరంగ కౌలువేలం

నాదెండ్ల: తూబాడు గ్రామంలో కొలువైయున్న శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం, శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, శ్రీపేర్రాజు సత్రం భూములు బహిరంగ కౌలు వేలం దేవాదాయశాఖ అధికారులు బుధవారం నిర్వహించారు. 50 మంది రైతులు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. ఉమామహేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి 28.22 ఎకరాలకు గాను 12.69 ఎకరాలకు మాత్రమే వేలం జరిగింది. గ్రామానికి చెందిన షేక్ ఖాజావలి ఏడాదికి గాను రూ.1,39,000లు హెచ్చుపాటదారుగా పాల్గొన్నారు. చెన్నకేశవ స్వామి దేవస్థానానికి సంబంధించి 16.28 ఎకరాలకు గాను జరుగుల రాంబాబు హెచ్చుపాటదారుగా నిలిచాడు. ఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన 11.4 ఎకరాలు, పేర్రాజు సత్రానికి చెందిన 28.41 యకరాలు వెరశి 85.40 యకరాలకు జరిగిన వేలంలో ఎవరూ పాల్గొనలేదు. అయితే ఈ నెల 13వ తేదిన మిగిలిన భూములకు తిరిగి వేలం నిర్వహిస్తామని దేవాదాయశాఖ ఈవో తులసీదాస్ చెప్పారు.